

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.


మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 సంచిక : 105 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 31 - 07 - 2022 ) పేజీలు : 8


# వలస కార్మికుల మరణం దురదృష్టకరం

**- జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**



**న్యూస్ ( జనస్వరం )** : నాగర్ కర్నూలు జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో క్రేన్ ప్రమాదంలో ఐదుగురు కార్మికులు మృతి చెందడం దురదృష్టకరమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకుదెరువు కోసం బీహార్ నుంచి వలస వచ్చిన కార్మికులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఆవేదన కలిగించిందన్నారు. క్రేన్ సహాయంతో కార్మికులు పంప్ హౌస్ లోకి దిగుతున్న సమయంలో క్రేన్ వైర్ తెగిపడి కార్మికులు పంప్ హౌస్ లో పడిపోవడం మానవ తప్పిదమా? యాంత్రిక లోపమా ? ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు శాశ్వతంగా తిరిగి రాకపోతే ఆ కుటుంబం అనుభవించే క్షోభను మనం ఊహించలేమన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి పిల్లలకు, కుటుంబ సభ్యులకు ఎటువంటి లోటు రాకుండా అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన వరద బాధితుల్లో భరోసా నింపలేదు

**- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



**- డ్రామా కంపెనీ వ్యవహారంలా వైసీపీ హడావిడి**
**- ఎంపిక చేసిన వారితోనే సీఎం మాటామంతి**
**- వినతి పత్రాలు కూడా తీసుకోలేని స్థితిలో ఉన్నారు.**
**- వినతి పత్రం ఇస్తామంటే జనసేన నేతలను హౌస్ అరెస్టులు చేశారు.**
**- బాధిత కుటుంబాలకు రూ.10 వేలు తక్షణసాయం అందించాలి**

**అమరావతి, (జనస్వరం)** : గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి జరిపిన పర్యటన బాధితుల్లో కనీస భరోసా నింపలేకపోయిందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఏదో డ్రామా కంపెనీ కార్యక్రమం జరిగినట్లు అనిపించింది. వైసీపీ సానుభూతిపరులను కొంతమందిని ఎంపిక చేసి వాళ్లకు ఐ.డి. కార్డులు ఇచ్చి ముఖ్యమంత్రి ముందు నిలబెట్టారని జనసేన పిఏసి చైర్మెన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.


మిగతా 3వ పేజీలో


## నాగబాబు ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటన



**హైదరాబాద్, (జనస్వరం)** : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు ఆగస్ట్ 1వ తేదీన సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రోడ్డు ప్రమాదానికి గురైన జనసేన క్రియాశీలక కార్యకర్తకు ప్రమాద బీమా చెక్ అందజేయనున్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గంలో స్థానిక నాయకులు, జన సైనికులు ఏర్పాటు చేసే పార్టీ జెండాలను నాగబాబు ఆవిష్కరిస్తారు. స్థానిక జనసేన నాయకులు ఏర్పాటు చేసే పార్టీ వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఖమ్మం జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక జనసేన నాయకులు కోరారు.


కొత్త బార్లు తెరవడమే మద్యపాన నిషేధమా ? 4

జనసేన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం 5

రాష్ట్ర ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి 6

శ్రీవారి ఆలయమా ? వైసీపీ కార్యాలయమా ?? 8


## ధర్మవరం జనసేనపార్టీలోకి చేరికలు



**ధర్మవరం ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 12 వ వార్డ్ లోనికోట, 13వ వార్డ్ యాదవ వీధికి చెందిన 50 కుటుంబాలు చేరడం జరిగింది. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.

## చేనేతల అభివృద్ధే జనసేన పార్టీ లక్ష్యం



**ఎమ్మిగనూరు, (జనస్వరం)** : చేనేతల అభివృద్ధే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర చేనేత వికాస్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా చేనేత కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతల ఎంతో గుర్తింపు ఉన్న ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేతల మనుగడ ప్రశ్నగా మారడం చాలా బాధాకరం మాచాని సోమప్ప లాంటి మహనీయులు పుట్టిన ఎమ్మిగనూర్ నియోజకవర్గంలో చేనేతలకు గుర్తింపు లేకపోవడం సరైన ధర ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని విమర్శించారు. పేరుకు మాత్రమే చేనేతలకి అండగా ఉంటామని ప్రభుత్వాలు ఉత్తుత్తి హామీలు ఇస్తూ పథకాలు ప్రకటిస్తున్నారని అర్హులైన చేనేతలకి సరిగా అందడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని అర్హులైన చేనేతలకు పథకాలు అందే విధంగా గిట్టు పాటు ధరలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో చేనేతలకు అండగా జనసేన పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.

## పరామర్శకు వెళ్లి పళ్లు ఇకిలించే ముఖ్యమంత్రి బటన్ రెడ్డి

**- కాపులపై జగన్ రెడ్డిది కపట ప్రేమ**
**- కాపులకు ఈబీసీ రిజర్వేషన్ తొలగించిన ద్రోహి జగన్**
**- కాపు కార్పొరేషన్ కు ఏటా ఇస్తామన్న రూ. 2 వేల కోట్లు ఏమైయ్యాయి?**
**- కాపు సంక్షేమానికి వెచ్చించిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయండి**
**- కాపులు అమ్ముడుపోతారని సీఎం మాట్లాడుతుంటే వేదికపై ఉన్న కాపు నాయకులకు పౌరుషం రాలేదా?**
**- మీడియాతో మాట్లాడిన జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, సుందరపు విజయ్ కుమార్**



ప్రకాశం, (జనస్వరం) : జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, విజయ్ కుమార్ మాట్లాడుతూ... "కాపు సామాజిక వర్గంతోపాటు రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది. కులం చూడం... మతం చూడం... ప్రాంతం చూడం.. అని పెద్ద పెద్ద మాటలు చెప్పిన ముఖ్యమంత్రి బటన్ రెడ్డి... అన్ని వర్గాలను నిలువునా ముంచారు. కాపు నేస్తం కార్యక్రమంలో కాపులు అమ్ముడుపోతారని బటన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే వేదికపై ఉన్న కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం సిగ్గు చేటు. వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లి పళ్ళు ఇకిలించే వ్యక్తి మన రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి బటన్ రెడ్డి మాత్రమే.


మిగతా 6 లో

ఎడిటోరియల్

# వరదలు - మన బాధ్యత



**వరదలు** : సాధారణంగా ముంపునకు అవకాశం లేని నేల ముంపునకు దారితీసేవిధంగా నదీ కాలువ వెంబడి లేదా తీరం వద్ద అధిక నీటిస్థాయి ఉండే స్థితిని వరద అంటారు. నీరు తన సాధారణ స్థితి లేదా ప్రవాహానికి మించిన స్థాయిలో ప్రవహిస్తున్నప్పుడు వరద సంభవిస్తుంది.

**వరదలకు రావడానికి వివిధ కారణాలు:**

దేశంలో వరదలు రావడానికి ఒక ప్రధాన కారణం భారీ వర్షాలు. సహజంగా నది ఒడ్డున ఒక రోజులో 15 సెం.మీ. లేదా అంతకంటే ఎక్కువ వర్షం కురిసినప్పుడు ఆ నది ఆయకట్టు ప్రాంతం వరద ముంపునకు గురవుతుంది. అలాంటి పరిస్థితులను పశ్చిమ కనుమల పశ్చిమ తీరంవెంబడి అసోం, హిమాలయాల ఉప విభాగం పశ్చిమబెంగాల్, గంగా సింధు మైదానం వెంబడి చూడవచ్చు.

**తుఫానులు :**

తూర్పు తీరమైదానం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరం వెంబడి వరద తర్వాత తుఫాను అనేది సాధారణమైన అంశం. చక్రవాతాలు బలమైన గాలుల వల్ల, అధిక అలల వల్ల ఏర్పడి తీరం వెంట వరదలకు కారణమవుతుంది.

నదీ పరీవాహక ప్రాంతం పెరగడం: హిమాలయ నదులు తీసుకువచ్చిన ఇసుక మేట వేయడం, నీటి అడుగున బురదతోచేరి నది ప్రవాహ మార్గం పెరుగుతుంది. ఇలా నిక్షిప్తమైన సిల్ట్ నిక్షేపణ నదుల పరీవాహక ప్రాంతాన్ని పెంచుతుంది. ఇది నదులు మోసే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది (నదులు లేదా ప్రవాహాల నీటిని మోసుకెళ్లే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది).

**అటవీ నిర్మూలన:**

అటవీ నిర్మూలన వరదల్లో ప్రధానపాత్రను పోషించడానికి గల కారణం. వరదల వల్ల నేల క్రమక్షయానికి గురైతే చెట్లు నేలను అంటిపెట్టుకుని ఉండలేకపోతాయి. అడవిలోని చెట్లు, గడ్డివాములు నీటిని నిలుపుదల చేస్తాయి. అటవీ నిర్మూలన కారణంగా నేల అవక్షేపం చెందుతుంది. దీనివల్ల అటవీ నిర్మూలన వరదలపై ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రధాన నదుల్లో ఉపనదులు కలిసే సమయంలో వచ్చే వరదలు: గంగా సింధు మైదానంలో బ్రహ్మపుత్ర, గంగా నదుల ఉపనదులు కలిసే సమయంలో వచ్చే వరదలు ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి.

**డెల్టా తీరప్రాంతాల వల్ల:**

డెల్టాల వద్ద అవక్షేపాల నిక్షేపణ లేదా నది భూతలాలపై పూడిక ఏర్పడటం, సముద్రపు పోటు పాట్లతో నదీ వరదలు ఏకం కావడంతో తీర మైదానాల్లో వరదల సమస్య మరింత సంక్లిష్టంగా మారుతుంది.

భూపాతాల వల్ల: భూపాతాల (Lanslides) కారణంగా అధిక నీటి ప్రవాహం నిలిచి వరదలు సంభవిస్తాయి.

భూకంపాల వల్ల: భూకంపాల కారణంగా నదుల దిశమారి వరదలు సంభవిస్తాయి. ఇలాంటి వరదలు ఎక్కువగా ఎత్తయిన పర్వత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ మొదలైన రాష్ట్రాల్లో కనిపిస్తాయి. నదుల ప్రవాహంలో అడ్డంకులు: రోడ్డు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా వరదలకు దారితీస్తుంది. పట్టణ భవన నిర్మాణాలు: పట్టణాల్లో మురుగు నీటికాలువల్లో అడ్డంకులు ఏర్పడటం, మురుగునీటి కాలువలు కుంచించుకుపోవడం, మురుగునీటి కాలువలపై భవన నిర్మాణాలవల్ల పట్టణ వరదలు సంభవిస్తాయి. ఆనకట్టలు, డ్యాములు, కాలువల నిర్మాణంలో ఇంజినీరింగ్ లోపాల వల్ల వరదలు సంభవిస్తున్నాయి. కేంద్ర జలసంఘం వరదల పర్యవేక్షణ వర్గీకరణ ప్రకారం, దేశంలో అధిక వరదకు ప్రభావితమయ్యే ప్రాంతాలు.

**నిమ్న వరదదశ:**

నది నీటిమట్టం హెచ్చరిక స్థాయికి, ప్రమాద స్థాయికి మధ్య ప్రవహిస్తున్నప్పుడు ఉండే వరద పరిస్థితిని నిమ్న వరద దశ అంటారు. మధ్యస్థ వరదదశ: నది నీటిమట్టం ప్రమాద స్థాయిని దాటి అత్యధిక వరద మట్టానికి 0.50 మీ. దిగువన ఉన్నప్పుడు ఆ నది వరద మధ్యస్థ దశ అంటారు. అధిక వరద దశ: నది నీటిమట్టం అత్యధిక వరద మట్టానికి 0.50 మీ. లోపు ఉన్నప్పుడు దాన్ని అధిక వరద దశ అంటారు.

**సాధారణ వరద దశ:**

ఏదైనా వరద ముందస్తు సూచన కేంద్రం వద్ద నది నీటిమట్టం దాని అధిక వరద మట్టానికి చేరుకున్నప్పుడు అసాధారణ వరదలు సంభవించినట్లు పేర్కొంటారు. అధిక వరదలకు ప్రభావితమయ్యే ప్రాంతాలు దేశంలో వరద ప్రభావం

-దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వరదలు ప్రతి ఏడాది వస్తూ ఉంటాయి. దేశ భూభాగంలో సుమారు 30 శాతం వరదలకు కారణమవుతుంది.

-దేశం మొత్తంమీద 39 జిల్లాలను తీవ్ర వరద ముప్పున్న జిల్లాలుగా గుర్తించారు.

-సుమారు 10 మిలియన్ల హెక్టార్ల భూమి ప్రతి ఏడాది పునరావృతమయ్యే వరదల ప్రభావానికి గురవుతున్నది. దేశంలో వరద ముప్పున్న 50 మిలియన్ల హెక్టార్లలో ఉత్తరప్రదేశ్ 24.9 శాతం, బీహార్ 15 శాతం, మిగిలిన రాష్ట్రాలు సుమారు 45 శాతం వరద ముప్పు ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి.

-వరదలవల్ల ప్రతి ఏటా సగటున 1464 మంది మరణిస్తున్నారు. 86,288 పశువులు చనిపోతున్నాయి.

-వరద ముంపునకు గురైన ప్రాంతాలు దేశంలోని మిగతా ప్రాంతాలతో సంబంధాలు కోల్పోవచ్చు.

-ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినవర్గాల ప్రజలు వరదల విధ్వంసక ప్రభావాలకు ఎక్కువ గురవుతున్నాయి. ఈ వర్గాలు తిరిగి పూర్వస్థితికి చేరడానికి చాలా సమయం పడుతుంది.

-వరద నిర్వహణపై 12వ పంచవర్ష ప్రణాళిక వర్కింగ్ గ్రూప్ తెలిపిన వివరాల ప్రకారం 1953-2010 మధ్య ప్రతి ఏడాది సగటున 7.208 మిలియన్ హెక్టార్ల భూమి, 3.19 మిలియన్ల ప్రజలు వరద ప్రభావానికి గురయ్యారు.

-వరదల వల్ల కలిగే అత్యంత ముఖ్యమైన పర్యవసానం ప్రాణాలకు, ఆస్తికి నష్టం వాటిల్లడం, ఇండ్లు, వంతెనలు, రోడ్లవంటి నిర్మాణాలు, వరద నీరు, నీరు నిలిచిపోవడం వల్ల కొంత చరియలు విరిగిపోవడం వల్ల దెబ్బతింటాయి.

-పడవలు, చేపలు పట్టే వలలకు కూడా నష్టం వాటిల్లుతుంది. ముంపుకారణంగా ప్రాణాలకు, పశుసంపదకు అపారనష్టం జరుగుతుంది.

-సరైన తాగునీటి సౌకర్యాలు లేకపోవడం వల్ల బావి నీరు, భూగర్భ జలాలు, నీటి పైపుల ద్వారా వచ్చే జలాలు కలుషితమై అంటువ్యాధులు, డయేరియా, వైరస్ వ్యాధులు, మలేరియాతోపాటు ఇంకా అనేక సంక్రమణ వ్యాధులు సోకడానికి దారితీస్తాయి.

-వరదలవల్ల వ్యవసాయ భూమి మునిగిపోయి పెద్ద ఎత్తున పంట నష్టం జరుగుతుంది. దీంతో ఆహార కొరత, పశుగ్రాసం కొరత ఏర్పడుతుంది. నేల పైపొర కొట్టుకుపోవడం వల్ల నిస్సారంగా మారుతుంది. సముద్రపు నీరు చేరడం వల్ల చౌడు భూమిగా మారుతుంది వరద నిర్వహణ కార్యక్రమం

-కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 11వ పంచవర్ష ప్రణాళిక కాలానికి రూ.800 కోట్ల వ్యయంతో వరద నిర్వహణ కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఈ కార్యక్రమాన్ని 12వ పంచవర్ష ప్రణాళిక కాలం (2012-17)లో కూడా కొనసాగించాలని నిర్ణయించారు. దీనికోసం రూ.10,000 కోట్లు కేటాయించారు.

-మహారాష్ట్రలోని పుణెలో ఉన్న జాతీయ జల అకాడమీ (ఎన్‌డబ్ల్యూఏ) వరదల నిర్వహణపై జాతీయస్థాయి, రాష్ట్రాల అధికారులు, ఇంజినీర్లకు శిక్షణ ఇస్తుంది.



12వ పంచవర్ష ప్రణాళికలో ఎన్‌డబ్ల్యూఏను వరదల ఉపశమనానికి సంబంధించిన అంతర్జాతీయ స్థాయి శిక్షణకేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

-భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనుబంధ విభాగమైన జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ వరద నిర్వహణకు సంబంధించిన ఐదు రకాలైన సేవలను అందిస్తున్నది. అవి..

1. నియర్ రియల్ టైమ్ ఫ్లడ్ మ్యాపింగ్ అండ్ మానిటరింగ్
2. ఫ్లడ్ డ్యామేజ్ అసెస్‌మెంట్
3. ఫ్లడ్ హజార్డ్ మ్యాపింగ్
4. రివర్ బ్యాంక్ ఎరాజన్ మ్యాపింగ్
5. నదీ ప్రవాహంలో వచ్చే మార్పుల మ్యాపింగ్

వివిధ రకాల వరదలు :

**ఆకస్మిక వరద:**

కుంభవృష్టి లేదా తుఫాన్లతో కూడిన భారీ వర్షాలు మొదలైన వాటివల్ల ఆరు గంటల్లోపు సంభవించే వరదలను ఆకస్మిక వరదలు అంటారు.

**నదీ వరద:**

నదీప్రవాహం ఆనకట్టలను దాటి ప్రవహించి నీరు చుట్టుపక్కల ప్రాంతాలను ముంచివేయడాన్ని నదీవరద అంటారు. నదీ వరదలు ప్రధానంగా వర్షపునీరు లేదా మంచు కలిగి నదీప్రవాహంలో వేగం గా కలవడం వల్ల సంభవిస్తాయి.

**పట్టణ వరదలు:**

స్వల్పకాల వ్యవధిలో భారీ వర్షాలు సంభవిచడం అధికమై నీటి మార్గాలను విచక్షణా రహితంగా ఆక్రమించడం, డ్రైనేజీ వసతులను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల నగరాలు, పట్టణాల్లో వచ్చే వరదలను పట్టణ వరద అంటారు. దేశంలో రుతుపవనాలు నాలుగు నెలలు వస్తాయి. కొన్నిసార్లు ఎడతెగని వర్షాల కారణంగా వరదలు వినాశనానికి దారితీస్తాయి. ఏడాదిలోని మిగతా కాలంలో చాలా భాగం పొడిగా ఉండటమే కాకుండా నీటి కొరతను కలిగి ఉంటుంది. అదనపు వరద నీటిని రుతుపవనాలు లేనికాలంలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ఉపయోగించుకోవాలి. కింది పద్ధతులను పాటించడం ద్వారా దీన్ని సాధించవచ్చు. నదుల అనుసంధానం ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నదుల నుంచి అధికమైన నీటిని, నీరులేని శాశ్వత ప్రాంతాలకు మళ్లించడం ద్వారా నీటి కొరతను, వరదల సమస్యను నివారించే చర్యలను చేపట్టింది. ఈ నదుల అనుసంధాన చానళ్ల ద్వారా అన్నికాలాల్లో లోతట్టు ప్రాంతాల నౌకాయానానికి నీటి మార్గం ఏర్పడటమే కాకుండా, చౌకైన, కాలుష్య రహిత రవాణా సదుపాయాన్ని కల్పిస్తుంది.

వర్షపు నీటి సేకరణ (River water harvesting) వర్షాకాలంలో మధ్యయుగ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో ఆచరించినట్టుగా అధిక వర్షపు నీటిని బావులు, చెరువుల్లో సంగ్రహించడం లేదా నిల్వ చేస్తారు. బహుళార్థ సాధక ప్రాజెక్టులు/ఆనకట్టలు వరద ప్రాంతాల్లో ఆనకట్టలను నిర్మించడం ద్వారా అధిక వర్షపునీటిని నిల్వచేసుకుని ఏడాది మొత్తానికి నీటిపారుదల అవసరాలను నెమ్మదిగా వినియోగించుకోవచ్చు. ఉప్పెన కాలువలు, నదికి అడ్డంగా కట్టిన ఆనకట్టలు: వరద నీటిని ఉప్పెన కాలువలు, చిన్న నీటిపారుదల నిర్మాణాలు, నదులకు అడ్డంగా కట్టిన ఆనకట్టల్లోకి మళ్లించడం ద్వారా అధిక వర్షపు నీటిని వ్యవసాయ క్షేత్రాలకు వాడుకోవచ్చు.

నేడు ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ముఖ్యకారణం మానవ తప్పిదమేనా? అంటే, ఔననే పలు పర్యావరణ శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. పర్యావరణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే, ఏదోరోజు మన బతుకులు ఎడారిమావిగా చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చేసుకోవాలి, ముఖ్యంగా రాజకీయ పదవుల్లో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించి, దానికి తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలి. ఆ విధంగా వరద నీటిని నియంత్రించి, వ్యవసాయ క్షేత్రాలకు, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించేలా తగిన చర్యలు తీసుకోవాలి.

#Written By

కొన్నిపాటి రవి

ట్విట్టర్ ఐడి : @KPR_India

## వరద బాధితుల్లో భరోసా నింపలేదు

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ సాయం అద్భుతం, చాలా గొప్పగా ఆదుకున్నారని వాళ్లతో చెప్పించడానికి వైసీపీ నేతలు, అధికారులు పడ్డ తిప్పలు అన్నీ ఇన్నీ కావు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పని తీరు తెలుసుకోవాలంటే నిజమైన బాధితులు ఇద్దరిని పిలిపించుకొని మాట్లాడినా చాలు.. ముఖ్యమంత్రికే పరిస్థితి అర్థమవుతుంది.

**విపక్షాలపై విమర్శలకే వరద పరామర్శ** :

గోదావరి వరదల వల్ల ఆరు జిల్లాలు... 54 మండలాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. సామాన్యులు, రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరద ప్రాంతాల్లో చిన్న పిల్లలు పాలు లేక యాతన అనుభవించారు. వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. వారం రోజులుగా పశుగ్రాసం లేక పశువులు ఆకలితో అలమటిస్తే... ప్రభుత్వం చేసిన సహాయం చూసి నోరు లేని పశువులు కూడా ఆనందిస్తాయని ముఖ్యమంత్రి మాట్లాడం చాలా హాస్యాస్పదం. క్షేత్రస్థాయిలో వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏమైపోయింది? ఎంతమందికి ఆర్థిక సాయం అందించింది? ఎన్ని కుటుంబాలను ఆదుకుంది? ఈ విషయాలను గురించి ప్రస్తావించకుండా ముఖ్యమంత్రి ఇతరులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పర్యటించినప్పుడు బాధితులకు సాయం అందింది అనే భావన ఎక్కడ కలగలేదు.

**సాయం చేస్తే నిర్బంధిస్తారా?** :

వరద బాధితుల కష్టాలు, ప్రభుత్వం అందిస్తున్న సాయంపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ నాయకత్వంలో జిల్లా నాయకు అంతా ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందించాలని ప్రయత్నిస్తే వాళ్లను బలవంతంగా హౌస్ అరెస్టులు చేశారు. వరద బాధిత కుటుంబాలకు రూ. 10 వేలు తక్షణ సాయం అందేలా చూడాలని ఒక వైసీపీ ప్రజా ప్రతినిధిని మా పార్టీ వీర మహిళలు కోరితే... వారిని అవమానించేలా మాట్లాడటం బాధాకరం. ఈ పోకడలను ఖండిస్తున్నాం. పొరుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు రూ. 10 వేలు తక్షణ పరిహారం అందిస్తుంటే ఇక్కడ మాత్రం రూ.2 వేలు ఇవ్వడం దుర్మార్గం. ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువ నష్టం జరిగింది. వేలాది ఇళ్లు, లక్షలాది ఎకరాలు నీట మునిగాయి. వరద బాధితులతో పునరావాస కేంద్రాలు నిండిపోయాయి. వరద బాధితులకు అండగా

ఉండి, మీకు తోచిన సాయం మీరు అందించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మా నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు కనీస అవసరాలు తీరుస్తుంటే వాళ్లను నిర్భందించడం సిగ్గుచేటు. కష్టాల్లో ఉన్న ప్రజలను అండగా ఉండాలని జనసేన పార్టీ ప్రయత్నిస్తుంది తప్ప ఏనాడు ఓట్ల కోసం స్వార్ధ రాజకీయాలకు పాల్పడదు.

**ముఖ్యమంత్రి వస్తారు.. వెళ్తారు అన్న భావన ప్రజల్లో ఉంది :**

వరద నష్టంపై ఇతర రాష్ట్రాల్లో అధికారులు ప్రాథమిక అంచనా వేసి కేంద్రానికి నివేదిక సమర్పించి తక్షణ సాయం కోరుతుంటే... మన రాష్ట్రంలో మాత్రం ఇంకా ప్రమాద హెచ్చరికలు ఉన్నాయి అందుకే వరద నష్టంపై ప్రాథమిక అంచనా వేయలేదని ముఖ్యమంత్రి మాట్లాడటం సిగ్గుచేటు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. వరదలు రాగానే రెవెన్యూ అధికారులు నష్టంపై ప్రాథమిక అంచనా వేసి, ఆ నివేదికను కేంద్రానికి పంపించాలి. కేంద్రం నుంచి ప్రత్యేక బృందం రాష్ట్రంలో పర్యటించి నష్టంపై అంచనా వేసి అందుకు అనుగుణంగా కేంద్రం నుంచి నిధులు విడుదల అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం తూతూ మంత్రంగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి ఇలానే పనిచేస్తాడు. వరదలు వచ్చిన వారానికి వస్తాడు... వెళ్తాడు అనే భావన ప్రజల్లో ఉంది. ప్రతిపక్షాల నుంచి వినతిపత్రం కూడా తీసుకోలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఒక రాజకీయ పార్టీగా క్షేత్రస్థాయి పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10 వేలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం" అని ఆయన అన్నారు.

## రంగనాధం కుటుంబానికి జనసేన అండ



**కార్వేటినగరం ( జనస్వరం ) :** ఆర్ కె వి బి పేట గ్రామ పంచాయతి, రాజుల కండ్రిగ గ్రామం నివాసి రంగనాథంను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న పరామర్శించారు. రంగనాథం గత సంవత్సరం రోజులుగా రెండు కిడ్నీలు పాడైపోయి, రీనల్ ఫెయిల్యూర్ తో బాధపడుతూ, తిరుపతి రుయా హాస్పిటల్ నందు డయాలసిస్ చేసుకుంటూ, కడు పేదరికంలో జీవిస్తున్నారు. వీరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు పెన్షన్ ఇరవై వేలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వైద్యం పూర్తిగా ఉచితం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, ఆ కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు అవుట్సోర్సింగ్ విధానంలో ఉపాధి కల్పించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యానికి గురైతే ఈ విధంగా ఆదుకోవడం, మానవీయత కోణంలో ఆలోచించి అండగా నిలబడటం ద్వారా ఆర్థిక భరోసా కల్పించవచ్చని తెలియజేశారు. దయనీయమైన స్థితిలో ఉన్న పరిస్థితిని గుర్తించి ప్రభుత్వం సహాయ పడాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంగనాధంకు పదివేలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా జనసేన కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, వెదురుకుప్పం మండల ప్రధాన కార్యదర్శి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల బూతు కన్వీనర్ అన్నామలై, మండల కార్యదర్శి రూపేష్, జనసైనికులు ఉన్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- వేగుళ్ళ లీలాకృష్ణ**



**మండపేట ( జనస్వరం ) :** గోదావరి వరదల కారణంగా నిరాశ్రయులైన రైతాంగం, ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇక్కట్లపై వారిని ఆదుకోవడం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి జనసేనపార్టీ తరుపున విజ్ఞాపన అందచేస్తామని మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రిని జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ గారు మరియు జిల్లా పార్టీ నేతలతో కలిసి విజ్ఞాపన ఇవ్వాలని నిర్ణయించమని ఆయన తెలిపారు. విజ్ఞాపన తీసుకొని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో మా నిరసన తెలియచేస్తామని చెప్పారు. కేవలం వరద బాధిత కుటుంబాలకు 2000 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇదే వైసీపీ నేతలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గోదావరికి వరదలు వస్తే బాధితులకు 25 వేల రూపాయల తక్షణ సాయం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక బాధితులకు రూ.2 వేలు ఇచ్చి సరిపెడుతున్నారని చెప్పారు. మంచి పరిపాలకుడు అంటే ప్రమాదం వచ్చిన తర్వాత పరామర్శించడం కాదు, ప్రమాదాన్ని ముందుగానే ఊహించి ప్రజలను కాపాడుకోవడమే సుపరిపాలకుడి లక్షణం అన్నారు. గోదావరి వరద బాధితుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు.

## ఓ జగన్ ఓసారి ఇటొచ్చి చూడు_ _ _

**రాజోలు ( జనస్వరం ) :** కేశవదాసుపాలెంలో జగనన్న ఇళ్ల స్థలాలు పేద ప్రజలకు కేటాయించారు. అయితే కొద్దిపాటి వర్షం వచ్చినా ఈ స్థలాలు మునిగిపోతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. స్థానిక జనసేన నాయకులు ఎంపీటీసీ ఉండపల్లి సాయి కుమార్ అంజి, ఏనుముల తాతాజీ, బెల్లంకొండ పుత్రయ్య, శీలం నాగరాజు వెళ్ళి ఆ స్థలాన్నిపరిశీలించారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని ఈ పేద ప్రజలాకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. ప్రజలు మాట్లాడుతూ రాజోలు పర్యటన వస్తున్న జగన్ మా ప్రాంతాని పరిశీలించాలని కోరుతున్నారు. సంవత్సరం పొడవునా నిండా మునిగినా ఈ స్థలాలు మాకు వద్దని, ఇంకో చోట స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాలోస్వరం

## ఉపయోగ పడని " కాపు నేస్తం

పథకాల పేర్లేమో ఆడంబరం పథకాల అమలు పేలవం, ఏ పథకం చూసినా ప్రలోభమే తప్ప ప్రయోజనం ఉండట్లేదు. కాపు సామాజిక వర్గం అందులోని ఉప కులాలకు చెందిన అల్పాదాయ, ఆర్థికంగా వెనుకబడిన 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు మధ్య ఉన్న అర్హులైన మహిళలకు ఏడాదికి 15000/- రూపాయల ఆర్థిక సహాయం అందించటం ఈ పథకం ఉద్దేశ్యం. అంటే 5 సంవత్సరాలు గడిచేలోగా 75000/- DBT (Direct Benifit Transfer) పద్దతిలో లబ్ధిదారులకు అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో కులాలకు ఉన్న ప్రాధాన్యత దేనికీ ఉండదు, రాజకీయాల్లో అయితే అధికారం అందించే సామాజిక వర్గంగా గెలుపును నిర్ణయించే శక్తిగా చెప్పుకొనే కాపు సామాజిక వర్గం దక్షిణ భారత దేశంలో ముఖ్య భూమిక పోషిస్తోంది. రాష్ట్రంలో జనాభా 5.30 కోట్లుగా ఉంటే అందులో 25 నుండి 30 శాతంగా దాదాపు కోటిన్నర మించి జనాభా గా చెప్పుకోవచ్చు. వెనుకబడిన కులాల సామాజిక వర్గంగా పేరు ఉన్నా ముందుండి ఏ పార్టీ కి అండగా నిలిస్తే ఆ రాజకీయ పార్టీ చేతనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా గెలుపు ఓటములను నిర్ణయించగల సత్తా కలిగిన సామాజిక వర్గంగా నిలుస్తుంది మిగిలిన సామాజిక వర్గాలతో పోలిస్తే ఏపీలో కాపు సామాజికవర్గం ఓటర్లే ఎక్కువగా ఉండటం ముఖ్యమైన కారణం. రాజకీయ పార్టీల తల రాతలు మార్చగలిగే శక్తి ఉన్న బలమైన ఈ సామాజిక వర్గం నుండి తమ రాతలు మార్చుగలిగే శక్తిగా వెనుకబడిన సామాజిక వర్గాల నుండి ఒక్క రైనా రాజ్యాధికారం చేపట్ట లేని బలహీన స్థితిలో వెనుకే ఉండిపోయారు.


స్వాతంత్య్రం రాక ముందు నుండి బి సి వర్గాలకు రిజర్వేషన్లు ఉండేవి 1915 సం॥ లో(జి వో నం 67) కాపులను వెనుక బడిన సామాజిక వర్గంగా గుర్తించారు స్వతంత్య్రం వచ్చాక 1956 ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాపులను వెనుకబడిన తరగతుల నుండి తీసేసారు. 1961 లో అధికారిక ఉత్తర్వు ద్వారా బీసీల్లో చేర్చడానికి ప్రయత్నించారు న్యాయ పరమైన తీర్పు వలన సాధ్యం కాలేదు, అప్పటి నుండి కాపుల రిజర్వేషన్ల కోసం డిమాండ్లు, ఉద్యమాలు మొదలయ్యాయి1985 లో వంగవీటి మోహన రంగాగారు కాపునాడు ఏర్పాటు చేశారు 3 ఏళ్ల పాటు రాష్ట్రంమంతా కాపు సామాజిక వర్గాన్ని ప్రభావితం చేశారు. ఆయన మరణానంతరం మళ్ళీ 1988లో ఉద్యమంగా చేపట్టాలని ప్రయత్నించారు 1994 లో కాపు రిజర్వేషన్ ఉద్యమం మరోసారి ఉధృతమైంది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కాపులను బీసీలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసినా కాపులను బీసీలుగా చూపేందుకు సరైన ప్రాతిపదిక లేదని ఆ ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.


2016 లో కాపు ఐక్య గర్జన పేరుతో ఉధృతంగా ఉద్యమించాలని ప్రయత్నించి, రైలుకు నిప్పు పెట్టటం, పోలీసు స్టేషన్ ధ్వంసం లాంటి హింసాత్మక ఘటనలు చరిత్ర చెరిగి పోని మచ్చను తెచ్చిపెట్టాయి ఈ సంఘటనల అనంతరం అప్పటి ప్రభుత్వం జస్టిస్ మంజునాధన్ గారి ఆధ్వర్యంలో త్రిసభ్య బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ అన్ని జిల్లాల్లో పర్యటించి అధ్యయనం చేసి, ప్రజాభిప్రాయాన్ని సేకరించి, అందరి నుంచి విజ్ఞాపన పత్రాలు తీసుకుని, ప్రత్యక్షంగా ప్రజల వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించి విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించడంతో పాటు బాగా వెనుకబడిపోయిన కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రిజర్వేషన్ అమలు జరిగినా కూడా సంక్షేమానికి తీసుకున్న చర్యలను కొనసాగించాలని నివేదిక ఇచ్చింది. కమిషన్ నివేదిక ప్రకారం కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలకు బీసీ - ఎఫ్ కోటాలో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2017 డిసెంబర్‌లో అసెంబ్లీలో బిల్లును ఆమోదించింది కానీ కొత్తగా ఏ రిజర్వేషన్లు అయినా 50% పరిధి దాటకూడదు. రిజర్వేషన్ 50% మించితే ఆ రిజర్వేషన్ చట్టబద్ధతపై ప్రభుత్వం వద్ద సరైన ఆధారాలు ఉండాలి. కాపు రిజర్వేషన్ అనేది ఒక ఎన్నికల ఆయుధంగా మారి పోయింది ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ఒక మాట గెలిచాక ఇంకో మాట. రాజకీయ ప్రయోజనాల కోసం బటన్ నొక్కి ఖాతాల్లో డబ్బులు వేసి కాపు నేస్తం అంటే వారి అభివృద్ధికి చూపిస్తుంది రిక్త హస్తమే.

# తండ్యాం గ్రామాలలో జనసేన పర్యటన



**ఆముదాలవలస (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం, పొందూరు మండలం లో జాడ పేట మరియు తండ్యాం గ్రామాలలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ పేడాడ రామ్మోహన్ రావు గారు పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలతో తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నామని, రోడ్లు మరమ్మత్తులు లేక డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమవడంతో ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్యాం గ్రామంలో SC కాలనీలో చాలా మందికి పక్కా ఇళ్లు మంజూరు కాకపోవడంతో వర్షాకాలంలో ఉండడానికి అవకాశం లేక ప్రభుత్వం పైన చాలా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ వైఫల్యం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను మానవతా దృక్పథంతో జనసేనపార్టీ ఆధ్వర్యంలో, పరిష్కారం కోసం కృషి చేస్తానని రామ్మోహనరావు గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల నాయకులు చిన్నం నాయుడు, రమణ, సూర్య, బాబూరావు, బాలు, చిన్న, సంతోష్, రాజు, మధు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ జనసేన కార్యకర్త లు, ప్రజలు పాల్గొన్నారు.




# గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మెకు మద్దతుగా జనసేన పార్టీ



**నిర్మల్ (జనస్వరం) :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందర విఆర్ఏ లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. వీరికి జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ రెవెన్యూ సహాయకులు దాదాపు ఇరవై మూడు వేల మంది వున్నారు. ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగులుగా వుంటూ సమగ్ర కుటుంబ సర్వే నుండి నేటి దళిత బంధు వరకు అనేక ప్రభుత్వ సర్వేలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవడంలో వి ఆర్ ఏ లు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. గతంలో అనేక రూపాల్లో శాంతియుతంగా పోరాటాలు చేసిన పట్టించుకోలేదు కాబట్టి సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారం పేస్కెల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్, తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేని యెడల ప్రభుత్వం దిగివచ్చే విధంగా అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బాధితులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్



**మార్కాపురం ( జనస్వరం ) :** జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వరద బాధితుల కొరకై నిత్యావసర సరుకులను జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సిద్ధం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు వచ్చి సామాన్య ప్రజలు అతలాకుతలం అవుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు. జనసేన పార్టీ తరుపున మా వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. రైతులు, సామాన్య ప్రజలు ఈ వరదల వల్ల ఎంతో నష్టపోయారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, తిరుపతయ్య, పిన్నేబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, శిరిగిరి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, ఖజావలి, మధు, మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జన సైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కొత్త బార్లు తెరవడమే మద్యపాన నిషేదమా? : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 73వ రోజున మూలాపేటలోని మల్లిఖార్జునపురం ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యనిషేదం చేస్తామంటూ, మాట తప్పం మడమ తిప్పం అంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రెడ్డి మద్యనిషేదం అనే మాట మార్చి మద్యనియంత్రణ అని అన్నారని, తర్వాత ఆ మాట కూడా మార్చి, మడమ కూడా తిప్పి విచ్చలవిడిగా ప్రభుత్వ మద్యం దుకాణాలతో పాటు ఎలైట్ దుకాణాలు తెరిచారని దుయ్యబట్టారు. ఇప్పుడు కాలపరిమితి తీరిపోయిన బార్లను మూసేసి మద్యనియంత్రణ చేయకుండా నూతనంగా 840 బార్లకు అనుమతులివ్వడం చూస్తుంటే జగన్ రెడ్డిది అసలు విలువలతో కూడిన రాజకీయమేనా అని ప్రశ్నించారు. ఒక్క నెల్లూరు నగరంలోనే 35 బార్లకు అనుమతులిచ్చారని, ప్రభుత్వ మద్యం దుకాణాలు, ఎలైట్ షాపులతో పాటు ఇప్పుడు బార్లను కలిపి చూస్తే నెల్లూరు నగరంలో వీధికో మద్యం దుకాణం ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెల్లూరు సిటీలో నూతనంగా ఏర్పాటయ్యే బార్లకు సంబంధించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఇప్పటికే సిండికేట్ ను ఏర్పాటు చేసి వారివద్ద కమీషన్లు తీసుకుని వారి చేతే డిపాజిట్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అమాయకులేమీ కాదని, మద్యం విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో గమనిస్తూ ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఖచ్చితంగా వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతను ప్రోత్సహిస్తున్న రాయిపురెడ్డి కృష్ణ



**మాడుగుల ( జనస్వరం ) :** ఇటీవల జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమంలో ఎల్ పొన్నవోలు గ్రామంలో పొన్నవోలు యువతను క్రీడా నైపుణ్యాల ద్వారా వారిలోని టాలెంట్ ను వెలికితీసేందుకు వాలీబాల్ కిట్ ఇస్తానని జనసేన నాయకులు రాయిపురెడ్డి కృష్ణ హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆయన వాలీబాల్ కిట్ అందజేయడం జరిగింది. యువత అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని విద్య మరియు క్రీడ రంగాల్లో కూడా ఉత్సాహపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, రామకృష్ణ, ఈశ్వరరావు, పాము రాజు, సోమరాజు మరియు ఎల్ పొన్నవోలు జనసైనికులు పాల్గొన్నారు.

# తక్షణమే గొల్లాది వంతెన నిర్మించాలి



**బొబ్బిలి, (జనస్వరం) :** బొబ్బిలి నియోజకవర్గంలో బాడంగి మండలంలో గొల్లాది గ్రామంలో తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని జనసేన పార్టీ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ గిరడ అప్పలస్వామి మాట్లాడుతూ గత వారం రోజులుగా బ్రిడ్జి నిర్మాణం కొరకు అన్ని మీడియాల్లో వెల్లడిస్తూ తక్షణమే ఈ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరడం జరిగింది. ఈ నదిపై బ్రిడ్జి లేకపోవడం వల్ల 12 గ్రామాల ప్రజలు పెద్దవాళ్లు, స్కూల్ కి వెళ్లే పిల్లలు, పనులకు వెళ్లే కూలీలు, పొలానికి వెళ్ళే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు గతంలో 7,90,000,00 కోట్ల రూపాయలు ఆమోదించారు. గత ప్రభుత్వములో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా నిర్లక్ష్యం వహించారు. ఈసారి ఈ ysrcp ప్రభుత్వం అయినా సరే తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరుతున్నామని తెలిపారు. నియోజకవర్గం నాయకులు గంగాధర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గొల్లాది గ్రామంలో మీరు నిర్మించబోయే గడపగడపకు ప్రోగామ్ లో గ్రామ ప్రజలు నిలదీయడానికి రెడీగా ఉన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి బాడంగిలో పాదయాత్ర చేస్తున్నప్పుడు గొల్లది బ్రిడ్జి నిర్మాణం తప్పకుండా నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మూడుసంవత్సరాలు గడిచినా ఇంకా దానిమీద చలనం లేదని వాపోయారు. కావున తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని మీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చుకోవాలని మీకు గుర్తు చేస్తూ ఈరోజు మా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంచనా గంగాధర్, దివ్య, లంక రమేష్, అడబాల నాగు, బుడి రాజా, పల్లెం రాజా, పొట్నూరు జనార్ధన్, పైల హరి, పిట్టల కిరణ్, చంద్రమౌళి, శివ, సత్య జన సైనికులు, వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

# బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని వినతి



**పాలకొండ ( జనస్వరం ) :** పాలకొండ మండలం పొట్లి, నవగాం మధ్య గల వంతెన శిథిల వ్యవస్థలో వున్న నేపథ్యంలో వంతెనను పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గర్భాన సత్తిబాబు బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. సంబంధిత పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. వెంటనే రెవెన్యూ డివిజనల్ అధికారి RDO సానుకూలంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంక శివ ప్రసాద్, వండాన సాయికిరణ్, గర్భాపు నరేంద్ర, మండంగి యోగేష్, కొండాపురం సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని పదవులు ఎందుకు? : రేఖగౌడ్




ఎమ్మిగనూరు ( జనస్వరం ) : ఎన్నికల్లో ఓట్ల కోసం హడావిడి చేస్తూ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసిన పాలకులు ఎక్కడున్నారని ప్రజల సమస్యలు పరిష్కరించలేని పదవులు అవసరమా అని ఎమ్మిగనూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ అధికారపార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గోనెగండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జనంలోకి జనసేన కార్యక్రమంలో పలు విధుల్లో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేఖగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో కొన్ని విధుల్లో ఇప్పటికి ప్రజలు ముళ్లపొదల మధ్య జీవనం సాగిస్తున్నారని ప్రజలకు నెరవేర్చాలేని హామీలు ఇస్తూ మోసం చేస్తున్న నాయకులు ఉన్నంత వరకు అభివృద్ధి చెందేది నాయకుల ఆస్తులు మాత్రమేనని ప్రజలు మాత్రం ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచి మోసపోతూన్నారని అన్నారు. విష సర్పాల భారిన పడి పాముకాటుకు గురైన వారు ఎందరో సమయానికి వైద్యం అందక ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. చదువుల రామయ్య, వివర్స్ కాలని, మైనారిటీ కాలని, ప్రజలు కనీస సౌకర్యాలు లేని పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు అభివృద్ధికి నోచుకోలేక ఆగ్రహంతో ఉన్నారని వారి జీవనం అరణ్యమో స్మశానమో అన్న చందంగా తయారైందని అధికారపార్టీ చేస్తున్న గడప గడప కార్యక్రమంలో ప్రజలు నాయకులను నిలదిస్తున్న తీరే సాక్ష్యమని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజి, త్రాగునీటి, సమస్యలు అధికంగా ఉన్నాయని పంచాయితి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని లేనిచో ప్రజల సహకారంతో జనసేన పార్టీ పోరాటాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, మాలిక్, ఖాసీం సాహెబ్,మాబాష, రామంజి, భాస్కర్,అలీ బాషా,దూద్ పిరా, ఇస్మాయిల్, మధు,వెంకటేష్, నబి రసూల్, ఫారూక్, మునాఫ్,హనుమంతు, సాధిక్ పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం ( జనస్వరం )** : మైలవరం నియోజవర్గం, ఇబ్రహీంపట్నంలో జనసేన నాయకులు దేవబత్తుల నాగబాబు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు ( గాంధీ ) గారు రావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 200 మంది పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. అదేవిధంగా వారికి ఉచితంగా బిపి, షుగర్, టుడీ ఏకో ,ఈ సి ఓ, ఈసీజీ పరీక్షలు చేయించి వారికి ఉచితంగా మందులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దక్షిణ భారతదేశ కాపు జేఏసీ నాయకులు దాసరి రాము, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జిల్లా కోఆర్డినేటర్ చింతల లక్ష్మి, ఇబ్రహీంపట్నం మండలం పార్టీ ఇన్చార్జి ఎంపీటీసీ పోలిశెట్టి తేజ హాజరయ్యారు. జనసైనికులు సామల సుజాత, ఎర్రం శెట్టి నాని, యతిరాజుల ప్రవీణ్ కుమార్, బుద్దాల అశోక్ బాబి, వ్యాకరణ పార్ధసారథి, రాగాల నాని, ఎర్రం శెట్టి సాయి చిట్టేల కోటేశ్వరరావు, చిట్టేల హరీష్, కొమ్మూరు వెంకటస్వామి, పగడాల బాల, పవన్, నాగేంద్ర, కుమార్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## హాట్టా గూడా గ్రామంలో జనసేన బృందం పర్యటన

అరకు, (జనస్వరం) : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అరుకు మండల పరిధిలోగల మాడగడ పంచాయతీ హాట్టా గూడా గ్రామంలో జనసేన బృందం పర్యటించారు. ముందుగాను ఇంటింటికి జనసేన మాటలు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో దీర్ఘకాలం నుంచి వ్యాధితో బాధపడుతున్న బాధితురాలు అప్పలమ్మ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం గ్రామాల్లో ఉన్న పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో సమావేశమై మీరందరూ బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఎదిగేలా ఇప్పటినుండి ఆగ చదువుకోవాలని వారితో సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు గతం లక్ష్మణరావు, ఆనంద్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతిపత్రం



కోడుమూరు ( జనస్వరం ) : సి.బెళగల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇసుక మరియు ప్రజా రవాణాకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అలాగే రోడ్లు చాలా దుర్భరమైన పరిస్థితులకు చేరుకున్నందువల్ల సి.బెళగల్ మండల ఎమ్మార్వో గారికి మరియు ఎంపీడీవో గారికి మెమొరాండం జనసేన నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో గారికి ఎంపీడీవో గారికి మెమోరాండం అందించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేదంటే జనసేన పార్టీ తరఫున రాస్తారోక మరియు రహదారి నిర్బంధం చేపడతామని తెలియజేస్తున్నామని జనసేన నాయకులు అన్నారు. కావున ప్రభుత్వ అధికారులు కూడా స్పందించి ఈ సమస్యను కచ్చితంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కార్యనిర్వణ కమిటీ సభ్యులు శాలు భాష, నియోజకవర్గ నాయకులు ఆకెపోగు రాంబాబు, సి.లక్ష్మన్న, కె. కృష్ణ బాబు, ఎల్లప్ప, రాజు, గిరీష్, నాగరాజు, మద్దిలేటి, గోవిందు, శంకర్, సోమశేఖర్, సుంకన్న, పాణ్యం నియోజకవర్గ నాయకులు బి సుధాకర్ గారు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**కొల్లాపూర్ ( జనస్వరం )** : కొల్లాపూర్ నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న క్రియాశీలక సభ్యులకు కిట్ల పంపిణీ కార్యక్రమం చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు బైరపోగు సాంబశివుడు గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క సభ్యునికి సభ్యత్వాలు నమోదు చేయించిన కో-ఆర్డినేటర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అదే విధంగా యువతను కేవలం రాజకీయ నాయకుల లబ్ది కోసం మాత్రమే వాడుకుంటున్నారు. యువతకు వారి వారి ఆశయం, లక్ష్యాలను నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్య, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తల్లారి సాంబశివుడు, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ వర్కింగ్ కమిటీ సభ్యులు తల్లారి మల్లేష్, కోడెర్ మండల నాయకులు పోలోజు రఘు, జనసైనికులు ఫారూఖ్, సుల్తాన్, రవితేజ, నాగరాజు, అంజి, శేఖర్, మాసుం,వడ్డేమాన్ లక్ష్మణ్, బాలాజీ, అంజి, సైదులు, అరవింద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాట యాత్రలో భాగంగా గ్రామాల్లో పర్యటన



**పత్తికొండ, (జనస్వరం)** : పత్తికొండ నియోజకవర్గం, క్రిష్ణగిరి మండలం, టీ గోగులపాడు గ్రామంలో మండల నాయకులు నాగేశ్వరరావు, తిరుపాల్, ఖలీల్, ఆధ్వర్యంలో పర్యటించారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ టీ గోగులపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉంది. మేము ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు ప్రజలు మాకు తెలుపుతున్న విషయాలు ఏమిటంటే, ఈ డ్రైనేజీ వ్యవస్థ బాగా లేకపోవడం వల్ల కొన్నిచోట్ల సిసి రోడ్లు లేక మురికి నీరు నుండి రోడ్లపై నిలిచిన దృశ్యాలు చూశానని అన్నారు. మురికి నీరు రోడ్లపై నిలచడం వల్ల గ్రామ ప్రజలకు డెంగ్యూ మలేరియా వంటి విశ్వజరాలు వస్తున్నాయని, బ్లీచింగ్ పౌడర్ కూడా మా గ్రామంలో సరిగా చల్లడం లేదని, కొన్నిచోట్ల డ్రైనేజీ కాలువలు ఉన్నప్పటికీ ఆ డ్రైనేజీ కాలువలు కూడా నిండిపోయిన పట్టించుకోని అధికారులు, అలాగే త్రాగే నీటిలో పురుగులు వస్తున్నాయని కొంతమంది వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మీరు మా సమస్యలను మీ పార్టీ తరపున అధికారులపై ఒత్తిడి పెంచి మాకు మంచి సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తుల కోరారని తెలిపారు. గ్రామం మొత్తం పర్యటించిన తర్వాత గ్రామ సచివాలయానికి వెళ్లి గ్రామస్తులు చెప్పిన సమస్యలపై పంచాయతీ సెక్రెటరీతో మాట్లాడడం జరిగింది. పై అధికారులైనా ఎంపీడీవోకి ఫోన్ ద్వారా సమస్యలు వివరించడం జరిగింది. వెంటనే పరిష్కరించాలని లేదంటే జనసేనపార్టీ తరపున ఏం చేయాలో నేను చేసి చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేనపార్టీ నాయకులు సౌకత్, నరసింహుడు, రాముడు, షేక్షావలి, శ్రీకాంత్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై బొత్స చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాము

మదనపల్లె, (జనస్వరం) : విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయుల పైన దురుద్దేశంతో చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు చేతకాని హామీలు ఇచ్చి, నెరవేర్చలేక ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యంగా ఉపాధ్యాయులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలనే దురుద్దేశంతో అవినీతి యాప్ రూపొందించి 14400 కాల్ సెంటర్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాజకీయ నాయకులు అవినీతి చేస్తే ఏ కాల్ సెంటర్కు ఫోన్ చేయాలి? ప్రభుత్వ స్కూల్లకు బుక్కులు సప్లై చేయలేక, ప్రభుత్వం హామీ ఇచ్చిన కిట్లు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని సమకూర్చలేక, ప్రతి జిల్లాలో DEOల ద్వారా హెడ్మాస్టర్లకు వీడియో కాల్ చేయించి ఎవరైనా అడిగితే బుక్కులన్నీ సప్లై చేసినం, కిట్లన్నీ ఇచ్చినామని చెప్పాలి లేకపోతే మీ మీద చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారు. ఈ విషయాలు ఉపాధ్యాయులు బయటబెడతారని దురుద్దేశంతో రోజు ఉపాధ్యాయుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఉపాధ్యాయుల్ని ప్రజల్లో చులకన చేసే దురుద్దేశంతో ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. దీనిని జనసేన తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో ఉపాధ్యాయులను వైన్స్ షాప్స్ దగ్గర ఉంచి వారి వృత్తికే అవమానం కలిగించేలా చేసిందే ఈ వైసీపీ ప్రభుత్వమని గుర్తించుకోవాలన్నారు. ఈ ప్రభుత్వంలో ఉపాధ్యాయ వృత్తికి సరైన గౌరవం లభించట్లేదన్నారు. జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, జనసేన నాయకులు దారం హరిప్రసాద్, రెడ్డి, గిడ్డు, సాబు, ప్రసన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.



## కాపులను అవహేళన చేసిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి



పాలకొండ, (జనస్వరం) : మొదటి నుంచి కాపులను కించపరచడానికి వారిని అవహేళన చేయడానికి మాత్రమే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు మత్స పుండరీకం వ్యాఖ్యానించారు. కాపు నాయకులను వైసీపీ పార్టీలోని అదే సామాజిక వర్గం వారితో ఇష్టానుసారం తిట్టించి ఆనందం పొందటం జగన్ రెడ్డికి మొదటి నుంచి అలవాటే అని పుండరీకం అన్నారు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ కాపునేస్తం విడుదల చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఆ పనిని పూర్తిగా పక్కన పెట్టేశారు. కాపులపై తనకున్న కోపాన్ని ప్రదర్శించడానికి ఈ సభను వాడుకున్నారు. కాపులకు సంబంధించిన కార్యక్రమంలో వారి మనోభావాలు కించపరిచేలా మాట్లాడారు. నోటికి వచ్చిందల్లా మాట్లాడుతూ ఇష్టానుసారంగా కాపులపై తనకు ఉన్న చిన్న చూపును బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు. కాపులు ఓట్లు అమ్ముకునే వారని ముఖ్యమంత్రి స్థాయిలో వ్యక్తి మాట్లాడడం అత్యంత బాధాకరం. జనాభాలో అత్యంత ఎక్కువగా ఉండే కాపులు ఎప్పుడు ఓట్లు అమ్ముకున్నారో ముఖ్యమంత్రి రుజువు చేయాలి. లేకుంటే మొత్తం కాపు జాతికి ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలి. మీ పార్టీ అభ్యర్థులు కాపుల ఓట్లతో గెలవలేదా? అలా గెలవలేదు అని వారు చెప్పగలరా? గత ప్రభుత్వాలు సైతం కాపులకు అన్యాయం చేశాయి. ఇప్పుడు కూడా కాకి లెక్కలతో కాపులను మభ్య పెడుతున్నారు.

రాష్ట్ర భవిష్యత్ తాకట్టు పెట్టి నిధులు తెచ్చి పథకాలను నిర్వహిస్తున్నారన్నారు. దీని వల్ల భవిష్యత్ అంధకారం తప్పదు. సీఎం జగన్ రెడ్డి సభలకు వలంటీర్లు బలవంతంగా ప్రజలను సభకు తరలిస్తున్నారు. ప్రతి ఒక్కరికి టార్గెట్లు పెట్టి మరి జన సమీకరణ చేయడం సిగ్గుచేటు. కాపులను విమర్శిస్తుంటే వైసీపీ కాపు నాయకులు ఎందుకు స్పందించలేదు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నాం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు జనసైనికులు ముందున్నాం. పవన్ కళ్యాణ్ ని విమర్శించడానికి సీఎంకి గాని, వై.ఎస్.ఆర్. సీపీ నాయకులకు కనీస అర్హత లేదు. కాపు నేస్తం లిస్టుల్లో ఉన్న గందరగోళం తొలగించి కాపుల సంక్షేమానికి ఎంత కేటాయించరో లెక్కలు చెప్పాలి" అని పుండరీకం ప్రశ్నించారు.

## యువతి వివాహానికి ఆర్థిక సాయం



ఒంగోలు, (జనస్వరం) : ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటీ టీం కోఆర్డినేటర్ వీరాంజనేయులు ముత్యాల సహకారంతో ఒక పేద మహిళ వివాహానికి 10వేలు రూపాయలు వీర మహిళలు చేతులు మీదగా అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ సుంకర కళ్యాణి, జనసేన నాయకులు బి. కోటి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



రాజంపేట, (జనస్వరం) : ప్రపంచ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండలం కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాల నందు మొక్కలును జనసేనపార్టీ ఆధ్వర్యంలో రామశ్రీనివాస్ కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాల నందు 20 మొక్కలు, మాధురి స్కూల్ నందు 30 మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించండి పర్యావరణన్ని రక్షించండి అంటూ భావితరాల భవిష్యత్తు కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ,మురళీధర్, పాఠశాల హెచ్ ఎం కుసుమా, పిఈటి ఏ రోహిణి, శివకుమారి, మండల ఎఫ్ పి ఓ, సీఈఓ రమణయ్య, ఆర్ వీరణగయ్య, ఆంజనేయులు నాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్స వాఖ్యలు అనుచితం



అనంతపురం, (జనస్వరం) : విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయుల పైన దురుద్దేశంతో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జయరాం తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు చేతకాని హామీలు ఇచ్చి, నెరవేర్చలేక ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యంగా ఉపాధ్యాయులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని దురుద్దేశంతో అవినీతి యాప్ రూపొందించి 14400 కాల్ సెంటర్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ నాయకులు అవినీతి చేస్తే ఏ కాల్ సెంటర్కు ఫోన్ చేయాలి? ప్రభుత్వ స్కూల్లకు బుక్కులు సప్లై చేయలేక, ప్రభుత్వం హామీ ఇచ్చిన కిట్లు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని సమకూర్చలేక, ప్రతి జిల్లాలో DEOల ద్వారా హెడ్మాస్టర్లకు వీడియో కాల్ చేయించి ఎవరైనా అడిగితే బుక్కులన్నీ సప్లై చేసినం, కిట్లన్నీ ఇచ్చినామని చెప్పాలి లేకపోతే మీ మీద చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపారు.

## అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా నివాళులు



సత్తెనపల్లి, (జనస్వరం) : భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న స్వర్గీయ అబ్దుల్ కలాం 7 వ వర్ధంతిని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముందుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం స్థానిక స్టేషన్ రోడ్డులో గల కలాం విగ్రహంవద్ద నివాళులు అర్పించి ఆ తరువాత పట్టణంలోని మొల్లమాంబ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది. పార్టీ కార్యాలయ ఇంఛార్జి శిరిగిరి మణికంఠ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించిన కలాం అకుంఠిత దీక్షతో, అత్యంత క్రమశిక్షణతో ప్రపంచంలోనే ప్రఖ్యాతిని పొందిన అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదగడం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. మిసైల్ మాన్ గా పిలువబడిన కలాం వారి అపారమైన జ్ఞానసంపదతో భారతదేశ రక్షణకోసం చేసిన కృషికి ఫలితంగా భారతప్రభుత్వం దేశపు అత్యుత్తమ పురస్కారం భారతరత్నతో గౌరవించడం దేశానికే గర్వకారణం అని ఆయన అన్నారు.

## బత్రేపల్లి జలపాతాన్ని అభివృద్ధి చేసేదెప్పుడు?

కదిరి ( జనస్వరం ) : బత్రెపల్లి జలపాతాన్ని, దేవర చెరువు కట్టను పర్యాటక ప్రదేశాలుగా తీర్చి దిద్దుతాము అని కదిరి నియోజక వర్గం శాసన సభ్యులు వెంకట సిద్దారెడ్డి ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు కాలం గడుస్తున్నా ఎక్కడా ఆచరణకు నోచుకోలేదని జనసేన నాయకులు కూటాల లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో దేవర చెరువు కట్ట మీద ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను నరికేశారు. ఇప్పటి వరకూ అక్కడ పార్క్ ఏర్పాటు కోసం ఒక్కటి ఒక్కటంటే ఒక్క పని కూడా జరగలేదు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు హామీలుగానే ఉన్నాయి తప్ప ఎక్కడా కార్యరూపం దాల్చలేదు. బత్రెపల్లి ప్రాంతాన్ని గతంలో ఎమ్మెల్యే సందర్శించి బత్రెపల్లి ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం అని ప్రకటన కూడా చేశారు. ఇప్పటి వరకు ఆ వైపుగా చర్యలకు ఉపక్రమించలేదు. అయ్యా ఎమ్మెల్యే కదిరి నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురవ్వక తప్పదన్నారు.

## పంతం నానాజీతో జనసైనికులు ఆత్మీయ సమావేశం



కాకినాడ, (జనస్వరం) : జనసేనపార్టీ PAC సభ్యులు పంతం నానాజీని మర్యాదపూర్వకంగా జనసైనికులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంతో, శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే నానాజీ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసైనికులకు దిశ నిర్దేశం చేశారు.

## కాంగు వలసలో సమస్యలు తీర్చాలని డిమాండ్



అరకు, (జనస్వరం) : అరకు వేలి మండలము లోతేరు పంచాయతీ పరిధిలో గల కాంగు వలస గ్రామంలో శుక్రవారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇంటింటికి జనసేన మాటలు జనసేన పార్టీ సిద్ధాంతాలు గ్రామ ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కొలాయిల మరమత్తు అవడంతో మంచినీరు కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో డ్రైనేజీ, సి సి రోడ్డు సమస్యలతో వర్షకాలంలో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా. మాదల శ్రీ రాములు. మండల అధ్యక్ష కార్యదర్శులు అల్లంగి.రామకృష్ణ. కిలో రాజా భరత్. గతమ్ లక్ష్మణరావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం స్పందిస్తూ కొలాయిల మరమ్మతులు చేపడుతూ మంచి నీరు సదుపాయం కాంగు వలస గ్రామంలో ప్రజలకు కల్పించగలరు అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. సీసీ రోడ్డు, డ్రైనేజ్ సమస్యను పరిష్కారం చేయాలని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని గ్రామస్థులతో ప్రభుత్వానికి నినాదాలతో నిరసన తెలిపారు. అనంతరం మరమ్మత్తులో ఉన్న కొలాయిలను జనసేన బృందం పరిశీలించారు. అనంతరం కొళాయిలు మరమ్మతులు తక్షణం చేపట్టాలని సచివాలయ సెక్రెటరీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### - కాపు సామాజిక వర్గ విలేకరి హత్య కేసులో మంత్రి రాజా నిందితుడు

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి అవాకులుచవాకులు పేలుతుంటే అదే సామాజిక వర్గానికి చెందిన మంత్రి దాడిశెట్టి రాజా వత్తాసు పలుకుతూ మాట్లాడారు. రాజ్యాధికారం కోసం కాపులు జనసేన వెంట నడుస్తుంటే... అదే సామాజిక వర్గానికి చెందిన విలేకరి కాటా సత్యనారాయణను మంత్రి రాజా చంపించిన మాట వాస్తవం కాదా? అరకు నుంచి గంజాయిని తెప్పించి తుని నియోజకవర్గంలో నిల్వ చేసి వివిధ ప్రాంతాలకు తరలించే పనిలో రాజా పాత్ర ఉన్న మాట వాస్తవం కాదా? దాడిశెట్టి రాజా, అతని కుటుంబం చేసే దొంగ బంగారం వ్యాపారం గురించి నియోజకవర్గంలో కథలు కథలుగా చెబుతారు. మంత్రివర్గంలో అత్యంత వ్యసనపరుడు ఎవరు అని చేతులు ఎత్తమంటే రెండు చేతులూ ఎత్తగల ఘనుడు దాడిశెట్టి రాజా. ఈ రోజు కూడా ముఖ్యమంత్రి సభకు రెండు పెగ్గులు ప్రెసిడెంట్ మెడల్ వేసుకొని వెళ్లి ఉంటాడని అనిపిస్తోంది" అన్నారు.

## ఇంటిపట్టా ఇవ్వాలని వెల్దుర్తి ఎమ్మార్వోకి వినతిపత్రం

**వెల్దుర్తి, (జనస్వరం)** : జనసేన పార్టీ నాయకులు సి జి రాజశేఖర్ మాట్లాడుతూ క్రిష్ణగిరి మండలం అలివేలి గ్రామానికి చెందిన బోయ సాలమ్మ భర్త బోయ మద్దిలేటి వీరికి గవర్నమెంట్ నుంచి YSRCP ఇంటి పట్టా housing sanction order list వచ్చింది. Layout ID.. benficere ID వచ్చినప్పటికి కానీ ఇప్పటి వరకు ఇంటి పట్టా ఇవ్వలేదు. ఇదే విషయాన్ని సాలమ్మ కుమారుడు పులి శేఖర్ V.R.O ని అడిగితే మీరు 2019 పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున సర్పంచు అభ్యర్థిగా పోటీ చేయడం వల్ల అందుకు మీ గ్రామం YSRCP నాయకులు, కార్యకర్తలు అందరూ బోయ సాలమ్మకు ఇంటి పట్టా ఇవ్వొద్దని. ఎవరికి చెప్పుకుంటవో చెప్పుకోపో అని అంటున్నారని ఈరోజు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయం మీద మండల MROని కలిసి బోయ సాలమ్మ కుమారుడు పులి శేఖర్ ఇంతక ముందు అనేకసార్లు మా ఇంటి పట్టా మాకు ఇవ్వండి అని అనేకసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయినా



ఎలాంటి ప్రయోజనం లేకపోవడం వల్ల మా దృష్టికి తీసుకు రావడం వల్ల ఎమ్మార్వోని కలిసి మాకు సోమవారం లోపల ఇంటి పట్టా ఇస్తే ఓకే లేదంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందర ధర్నా చేస్తామని తెలియజేయడం జరిగింది. కులం చూడం మతం చూడం పార్టీలు చూడం అన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఒక సర్పంచ్ గా పోటీ చేసినందుకే ఇంతలా ఎందుకు భయపడుతున్నారో అర్థం అవుతుంది ఈ వైఎస్ఆర్సిపి తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరు భయపడరాన్ని విషయం గ్రహించాలి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, సీజీ రాజశేఖర్, బోయ గోవిందు, టీ పులి శేఖర్, ఈ చిరంజీవి గౌడు, బి తిరుపాల్, సి నాగేశ్వరరావు, ఎన్ బాజ్జి, రాకేష్, సౌఖత్, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## నియంతలా వ్యవహరించే ప్రధానోపాధ్యాయులు వసుమతిని బదిలీ చేయాలి

**కార్వేటినగరం, (జనస్వరం)** : కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారిని జనసేన పార్టీ ఇంచార్జి Dr యుగంధర్ పొన్న కలిసి వినతిపత్రం సమర్పించారు. గత కొద్ది రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, అన్నంలో పురుగులు ఉన్నాయని, ఈ విషయాన్ని విద్యార్థులు అడిగితే వారిని కొట్టడం, అటెండెన్స్ రిజిస్టర్ లో ఆప్సేంట్ చేస్తున్నారని తెలుపుతూ నా వద్ద బాధపడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించడానికి, విచారించడానికి జనసేనలో పనిచేస్తున్న నాయకులు వెళ్లి పరిశీలించారు. ఉపాధ్యాయులు చక్కగా స్పందించారు. వేరే కార్యక్రమం ఉన్నందువలన నేను వెళ్ళ లేక పోయానని తెలిపారు. 29/7/2022 వ తేది, శుక్రవారం ఉదయం నేనే స్వయంగా మన ఉన్నత పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వసుమతిని కలిసానని, తల్లి దండ్రుల ఆవేదనను వసుమతికి తెలుపగా మీ మీద కేసు పెడతానని



పరుషంగా మాట్లాడారని తెలియజేసారు. ఈ నియోజకవర్గం లో గతంలో నేను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గా పోటీచేసి, ప్రస్తుతం నియోజకవర్గం ఇంచార్జిగా పని చేస్తున్నానని తెలిపారు. సామాన్య పౌరులు ఎవరు అడిగినా ఒక హెడ్ మిస్ట్రెస్ సమాధానం చెప్పవలసిన స్థానంలో ఉండి కూడా, దురుసుగా మాట్లాడి, నియంతల మాట్లాడి, సరి అయిన సమాధానం చెప్పక, పరుషమైన పదజాలంతో వసుమతి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము వెళితేనే ఇంతటి పరుషమైన మాటలు మాట్లాడుతున్నారంటే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని మాకు బాధ కలుగుతోందని అన్నారు. కొంతమంది విదార్థులు, తల్లి దండ్రులు ప్రత్యక్షంగా చెప్పుకోలేక మాకు తెలియజేసారని, వసుమతి చాలా సంవత్సరాలనుండి నుండి ఇదే పాఠశాలలో కొనసాగుతూ నియంతలా వ్యవహరిస్తున్నారని కొంతమంది తల్లిదండ్రుల ఆవేదనఅని తెలిపారు. వసుమతిని విచారించి, ప్రతి రోజు ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్నారు? ఎంతమందికి వడ్డిస్తున్నరు? చాలామంది మధ్యాహ్నం భోజనం చేయడం లేదు. అయితే మెనూను ఏమి చేస్తున్నారు? వంటి విషయాలపై శోధించి, పరిశీలించి, నియంతలా వ్యవహరిస్తున్న వసుమతి గారిని బదిలీ చేసి, భావి భారత భవిష్యత్ పిల్లలు తయారయ్యే గుడిలో మరొక విద్యావంతులు, సౌమ్యులైన వారిని నియమించవలసినదిగా యంఇఓ కు వినతిపత్రం సమర్పించారు. అలాగే ఉపముఖ్యమంత్రిని కలుస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రతి డివిజన్ కు సంబంధించిన జనసేనపార్టీ మ్యానిఫెస్టోలను తయారుచేస్తాం

**– నెల్లూరు సిటీ ప్రజల ఆశీస్సులతో 75 రోజులుగా పవనన్న ప్రజాబాట**
**– ప్రజల ఆదరణ మరువలేనిదన్న జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**


నెల్లూరు సిటీ, (జనస్వరం) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట నిర్విరామంగా 75వ రోజుకి చేరింది. 75వ రోజున 40వ డివిజన్ మూలాపేటలోని కోనేటిమిట్ట ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత 75 రోజులుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాటని అపూర్వంగా ఆదరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా లేకుండా ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సమస్యలు కనిపిస్తున్నాయని, నెల్లూరు సిటీలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన సమస్య ఉందని, పవనన్న ప్రజాబాట ద్వారా ప్రతి అంశాన్ని అధ్యయనం చేసే అవకాశం తనకు కలిగిందన్నారు. తాము అధ్యయనం చేసిన ప్రతి సమస్యకు పరిష్కారమార్గం చూపేలా ప్రతి డివిజన్ కి సంబంధించిన మ్యానిఫెస్టోలను రూపొందించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బరిలో దిగుతాం అని అన్నారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరుకుంటున్నారని, ఆ



దిశగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన జెండాని రెపరెపలాడిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ రాక ఎవరికి ఉపయోగకరం సీఎం సార్ : మాకినీడి శేషుకుమారి

**పిఠాపురం, (జనస్వరం)** : ప్రజా ఆదరణ లేని ఆంధ్రా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాపు నేస్తం గొల్లప్రోలులో నుండి వేయడానికి గల కారణం ఏంటని భయం భయం గాల్లో వచ్చిన సియం గాలిలోనే వెళ్ళాలి తప్పా ప్రజలు ఏమాత్రం పట్టించుకోరని పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు నగర పంచాయితీకి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను ఉద్దేశించి పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ మాకినీడి శేషుకుమారి స్థానిక జనసేన పార్టీ కార్యాలంలో మీడియా సమావేశంలో మాట్లాడారు ముందుస్తుగా గృహ అరెస్టులో



ఉన్న ఆమె నిప్పులు చెలరేగేలా వ్యాఖ్యనించారు. స్థానిక ఏలేరు అధునికరణ పనులు పూర్తి చేస్తానని 2019 ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు సుద్ద కాలు పనులు ఎంత వరకు పూర్తి చేసారో చెప్పాలి వర్షాలు వరదలు వస్తునే ఉన్నాయి. రెండు వేల ఎకరాల పంటనష్టం 600 వందల రైతులు నష్టం జరుగుతూనే ఉంది గ్రామం వరద ముప్పుకి గురవుతూనే ఉంది కాని సుద్దకాలువ అధునికరణ చేయలేదన్నారు. ఇదేనారైతుపక్ష పార్టీ అని ఎద్దవేసారు. ఆంధ్రా రాష్ట్ర ప్రజలు ఈ నేస్తాలు సంక్షేమ పథకాల గురించి ఎదురు చూసే రోజులు పోయాయి. మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా పాతికేజీల బియం కాదు పాతిక సంవత్సరాల భవిష్యత్ ప్రజలకు కావాలని కోరుకుంటున్నారు. అది రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించిన రోజనే నెరవేరుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఎం .పి వంగా గీతా విశ్వనాథ్ గార్లు గెలిచిన తరువాత నియోజవర్గ అభివృద్ధి ఎంతవరకు చేసారో చెప్పాలన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్తా అక్కడే ఉన్నా సిబ్బంది పెంచి పారిశుద్ధ్య చేయించడంలేదన్నారు. పరిశ్రాలు శుభ్రపరిచే ఒక్క వర్క్స్ ఆరుగురు అధికారులు ఉండి పని చేయిస్తుంటే చెత్త నిర్మలన ఎలా అవుతుదని సిబ్బందిని పెంచిన ప్పుడే చెత్త నిర్మలన అవుతుందన్నారు. మా నియోజవర్గంలో వీరువురు ఎంత వరకు అభివృద్ధి చేసారో సియం ఆరాతియ్యాలన్నారు. రోడ్లు బాగోపోవడంతో ఇటీవల గుడ్ మార్నిం సియం కార్యక్రమం ద్వారా మేలు కొల్పడం జరిగిందని ఇలాంటి విషయాలు అడుగుతామని ముందస్తు గృహ అరెస్టు చేయడం చూస్తుంటే జనసేన అంటే ఎంత భయం ఉందో అర్ధమైవుతుంని ఎన్నికలు ఎప్పుడు పెట్టిన వైసీపీకి నియోజవర్గంలో డిపాజిట్లు రావని ప్రజలంతా పవన్ కళ్యాణ్ నాయకత్వం కోరుకుంటున్నారని గుడ్ మార్నింగ్ సియం అని నిద్ర లేపిన పవన్ కళ్యాణ్ రాబోయే కాలంలో కాబోయే సియం మా అధినేనని రోజులు లెక్కపెట్టుకోవడం తప్పా మీరు చేసేది ఏమిలేదన్నారు.

## అధికారంలోకి వస్తాం – ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

ధర్మవరం, (జనస్వరం) : అధికారంలోకి వస్తాం ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం అంటూ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పేర్కొన్నారు. సేవ్ ధర్మవరం కార్యక్రమం 18 వ రోజు శుక్రవారం పట్టణములోని 33 వ వార్డులో మారుతి నగర్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి హాజరయ్యారు. వారికి వార్డు ప్రజలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించారు. వారు ఇంటి ఇంటికి వెళ్లి రౌడీలు గుండాల నుండి ధర్మవరాన్ని కాపాడుకుందామని, జనసేన పార్టీకి మద్దతు పలకాలని తనను ఆశీర్వదించాలని తెలిపారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్డగిరి శ్యాం కుమార్, కోటి రెడ్డి రాజా రెడ్డి, రేగాటిపల్లి రవి, నంద, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు,మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, నరేంద్ర, వెంకటేశ్, జయరామ్ రెడ్డి, దాడితోట కృష్ణయ్య, శివశంకర్, గంగాధర్, నీలూరు లక్ష్మీనారాయణ, గాజుల కార్తిక్, శీను, శివ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద అవ్వకు అండగా నిలిచిన రాజోలు

**రాజోలు, (జనస్వరం)** : కొన్ని రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాజోలు మండల పరిధిలో గల చింతలపల్లి గ్రామంలో పూరి గుడిసె పాడైపోయింది. నిస్సహాయంగా ఎదురు చూస్తున్న సేనాపతి కావయమ్మ ఇంటి పై కప్పును రాజోలు వైస్ MPP ఇంటిపల్లి ఆనంద రాజు ఆధ్వర్యంలో గణసాల రామరాజు ఆర్థిక సహాయంతో ఇంటి కప్పు పై బరకం కప్పి నిత్యావసర సరుకులు ఇచ్చి ఆ అవ్వకు అండగా నిలిచారు. ఆపన్నులను ఆదుకోవటమే జనసేన పార్టీ ధ్యేయమని వైస్ ఎంపీపీ ఆనందరాజు జనసైనికుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## కబ్జాలపై వార్తలు రాస్తే దాడులు చేస్తారా? జనసేన నాయకులు రామశ్రీనివాస్

**రాయచోటి, (జనస్వరం) :** అన్నమయ్య జిల్లా రాయచోటి జనసేన కార్యాలయంలో జనసేనపార్టీ నేత రామ శ్రీనివాస్ మాట్లాడుతూ కబ్జాలపై వార్తలు రాస్తే పాత్రికేయులపై దాడులు చేయడం నీతిమాలిన చర్య అని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కోరుతూ మదనపల్లె కు చెందిన ఆంధ్రప్రభ విలేకరి వెంకట శివ పై అధికార పార్టీకి చెందిన వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు చేస్తున్న భూ కబ్జాలపై వార్తలు రాసినందుకు విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.



అక్రమాలు చేయడమే కాకుండా అక్రమాలపై వార్తలు రాస్తే దాడులు చేస్తారా అని తీవ్రంగా ఖండించారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉంది కదా అని అక్రమాలు, భూదందాలు, అరాచకాలు చేస్తూ ఉంటే పాత్రికేయులు చూస్తూ ఉండాలా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలానే జనసేన పార్టీని రాష్ట్ర ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని ఇప్పటి వరకు ఎన్నో పార్టీలు వచ్చాయి చాలామందికి అవకాశం ఇచ్చారు. ఈ సారి మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ గురించి ఆలోచన చేయండి ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక వ్యక్తి అని వ్యాఖ్యానించారు. అదే విధంగా సమాజ సేవ దృక్పథం ఉన్న వారు ప్రజా సేవకులు జనసేన వైపు చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామశ్రీనివాస్, షైక్ రియాజ్ పాల్గొన్నారు.

## కొత్త బార్లు తెరవడమే మద్యపాన నిషేదమా?

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 73వ రోజున మూలాపేటలోని మల్లిఖార్జునపురం ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యనిషేదం చేస్తామంటూ, మాట తప్పం మడమ తిప్పం అంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రెడ్డి మద్యనిషేదం అనే మాట మార్చి మద్యనియంత్రణ అని అన్నారని, తర్వాత ఆ మాట కూడా మార్చి, మడమ కూడా తిప్పి విచ్చలవిడిగా ప్రభుత్వ మద్యం దుకాణాలతో పాటు ఎలైట్ దుకాణాలు తెరిచారని దుయ్యబట్టారు. ఇప్పుడు కాలపరిమితి తీరిపోయిన బార్లను మూసేసి మద్యనియంత్రణ చేయకుండా నూతనంగా 840 బార్లకు అనుమతులివ్వడం చూస్తుంటే జగన్ రెడ్డిది అసలు విలువలతో కూడిన రాజకీయమేనా అని ప్రశ్నించారు. ఒక్క నెల్లూరు నగరంలోనే 35 బార్లకు అనుమతులిచ్చారని, ప్రభుత్వ మద్యం దుకాణాలు, ఎలైట్ షాపులతో పాటు



ఇప్పుడు బార్లను కలిపి చూస్తే నెల్లూరు నగరంలో వీధికో మద్యం దుకాణం ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెల్లూరు సిటీలో నూతనంగా ఏర్పాటయ్యే బార్లకు సంబంధించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఇప్పటికే సిండికేట్ ను ఏర్పాటు చేసి వారివద్ద కమీషన్లు తీసుకుని వారి చేతే డిపాజిట్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అమాయకులేమీ కాదని, మద్యం విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో గమనిస్తూ ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఖచ్చితంగా వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుడికి ఆర్థిక సాయం చేసిన గన్నవరం జనసేన నాయకులు

గన్నవరం, (జనస్వరం) : గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ తరపున మచిలీపట్నంలో నివాసం ఉంటున్న ఇల్లూరి వీరబాబు కొబ్బరి కాయలు అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. వారికి చాణిక్య అనే ఒక సంవత్సరం బాబు ఉన్నాడు. ఆ బాబుకి ఈ మధ్యకాలంలో ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోవడం కారణంగా హాస్పిటల్ కి తీసుకువెళ్తే డాక్టర్లు టెస్టులు చేసి బాబు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కిడ్నీ పూర్తిగా చెడిపోయింది వెంటనే కిడ్నీ తీసేయాలి అని చెప్పటం జరిగింది. దీనికి దాదాపుగా ఆరు లక్షల ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలియజేశారు. ఆ సమయంలో ఆ బాబు తండ్రి జనసేన పార్టీ నాయకులు గుంటుపల్లి హర్ష ని సంప్రదించడం జరిగింది. గుంటుపల్లి హర్ష తన స్నేహితుల ద్వారా కార్యకర్తల ద్వారా అందరికీ తెలియజేసి రెండు సార్లుగా 60000 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ బాబు తండ్రికీ అందచేయటం జరిగింది. జనసేన పార్టీ విజయవాడ రూరల్ మండల అధ్యక్షుడు పొదిలి దుర్గారావు ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు లంకే సురేష్, జనసేన వీర మహిళ మేకల స్వాతి, గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ బాబు కుటుంబానికి ఎప్పుడు అండగా వుంటామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ తరపున దన్యవాదాలు తెలియజేడం జరిగింది.





## అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సాయం అందించిన కువైట్ జనసైనికులు



**రాజోలు, (జనస్వరం) :** మామిడికుదురు మండలం పెదపట్నం లంక గ్రామంలో కామిశెట్టి రమేష్ కుమారుడు కామిశెట్టి హేమంత్ కు బోన్ మ్యారోకి సంబంధించి ఆపరేషన్ నిమిత్తం *జనం కోసం మన జనసేన* రాజోలు కువైట్ గ్రూప్ సభ్యులు యర్రంశెట్టి బాబి, వారి గ్రూపు సభ్యులు 17,000 వేల రూపాయలు ఆర్థికసాయం అందచేసినారు. ఈ కార్యక్రమంలో పెదపట్నం లంక గ్రామ సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్(చిన్ని), శిరిగినీడి శ్రీనివాసరావు, రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు పంచదార చినబాబు, స్థానిక జనసేన నాయకులు వీధి సత్తిబాబు, తుల ఉమ, కంకిపాటి నాని, రవణం సాయిరాం పాల్గొన్నారు. స్థానిక గ్రామస్థులు కువైట్ గ్రూపు సభ్యులు అందరికి అభినందనలు తెలియజేశారు.

## పాత్రికేయులపై దాడులు సమర్థనీయం కాదు

**మదనపల్లి, (జనస్వరం) :** రాష్ట్రంలో పాత్రికేయులపైన దాడులు రోజురోజుకు పెరిగిపోయాయని, మదనపల్లిలో విలేఖరి వెంకశివపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత డిమాండ్ చేశారు. వైసిపి భూకబ్జాదారుల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకటశివ చికిత్స పొందుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత రాష్టంలో పత్రికలపైన, పాత్రికేయలపైన దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్భయంగా వార్తలు రాసే వెంకట శివపై వైసిపి నాయకుల దాడి



చేయడానికి తీవ్రంగా ఖండించారు. వైసిపి నాయకులు చేసే భూ కబ్జాలపై వార్త రాసిన వెంకట శివపై దాడి చేసిన వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయని పక్షంలో జనసేన తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఆమదాలవలస నియోజవర్గంలో జనంతో – జనసేన కార్యక్రమం ప్రారంభం

ఆమదాలవలస, (జనస్వరం) : ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్ ఆధ్వర్యంలో *జనంతో_జనసేన* కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గిరిజన గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ చేసే సేవా కార్యక్రమాల గురించి వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించి, గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు



తులగాపు మౌళి, ధూబా సంఘం నాయుడు, సేపన రమేశ్, కిల్లాన నరేష్, ప్రసాద్, బుజ్జి, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

## శ్రీవారి ఆలయమా - వైసీపీ కార్యాలయమా..

**- శ్రీ వారి దర్శనం మంత్రులు, కంత్రులకేనా - సామాన్యులకు లేదా..?**
**- టీటీడీ ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తాం - జనసేన హెచ్చరిక..**



తిరుపతి ( జనస్వరం ) : వైకాపా వీఐపీలకోసం తిరుమల శ్రీవారి ఆలయాన్ని వైసిపి కార్యాలయంగా టీటీడీ ఈవో ధర్మారెడ్డి మార్చేశారని, జనసేన తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి విమర్శించారు.. ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియాతో జనసేన నేతలు జిల్లా ఉపాధ్యక్షుడు మధు బాబు, రాజేష్ యాదవ్, బాబ్జి, డా. బాబు, రాజమోహన్, హేమ కుమార్, శ్రీహరి తదితరులతో కలిసి రాజారెడ్డి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ మంత్రి ఓ పశువులా వెంకన్న దర్శనానికి రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ మందతో గ్రూప్ ఫోటో తీసి, దాన్ని సోషల్ మీడియా లో వైరల్ చేయడం, దీని ప్రభావంతో ఇంకా వీఐపీల ఒత్తిడి తిరుమలపై పడుతుందని, మంత్రి స్థాయిలో ఉండి మీరు పదిమందికి చెప్పాలే తప్ప ఇలాంటి పనులు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ వారి దర్శనాన్ని సామాన్యులకు అందకుండా టీటీడీ అధికారులు చేస్తున్న తీరును తప్పుబట్టారు.